ధరణిపోతే కథ మొదటికే..

ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

- కర్నకులపై అక్కసు వెల్లగక్కిన రేవంత్
- కాంగ్రెస్ పాలనలో మస్తు తిప్పలు
- పట్వారీ వ్యవస్థలో పూర్తిగా ఆగమైనం
- పహాణీల రాజ్యం మాకొద్దంటున్న రైతులు
- పాత వ్యవస్థ తీసుకొస్తే భూములు గాయబ్ అంటూ ఆందోళన



ధరణి తీసేస్తే దళారుల రాజ్యమే..

తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న ధరణి పోర్టల్‌ను తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం ఏర్పడుతుంది. సీఎం కేసీఆర్ పేదల కోసం ఎంతో ముందు చూపుతో ధరణి పోర్టల్‌ను తీసుకురావడం జరిగింది. ధరణి పోర్టల్‌తో రెవెన్యూ శాఖలో అవినీతి, అక్రమాలు పూర్తిగా తగ్గి పోయాయి. భూ యజమాని ప్రమేయం లేకుండా ఎలాంటి భూ లావాదేవీలు చేయడానికి వీలు లేదు. ఇదు నిమిషాల్లో భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అన్నీ పూర్తవుతున్నాయి. కాంగ్రెస్ హయాంలో భూమి ఆన్‌లైన్ చేయాలంటే అవస్థలు పడేబోళ్లం. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మ్యుటేషన్ కోసం చెప్పులరిగేలా అధికారుల చుట్టూ తిరిగినా పని అయ్యేది కాదు. డబ్బులిచ్చి రెవెన్యూ అధికారులను వేడుకున్నా ఏండ్ల తరబడి ఫైలు కదలకపోయేది. ఇప్పుడు ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేదు. ఒక్క వేలి ముద్రతో పని పూర్తవుతున్నది. మళ్లీ అవినీతి పెంచేందుకు కాంగ్రెసోళ్లు ధరణి తీసేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉన్నది. గతంలో అవినీతి, అక్రమాలను పెంచి పోషించిన కాంగ్రెస్ నాయకులు మళ్లీ దళారుల రాజ్యానికి ఆజ్యం పోయాలని చూస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ధరణి పోర్టల్ ఉండాల్సిందే.

- కుమ్మల వెంకటయ్య, రైతు, లింగంపల్లి, నవాబ్‌పేట

తపస్సు చేసినా కాంగ్రెసోళ్లు గెలవరు..

కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్‌ను తీసేసి రైతులను దోచుకుందామని చూస్తున్నరు. కొత్త పోర్టల్ వస్తే రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే. పటేల్, పట్వారీ వ్యవస్థలో భూములు తారుమారయ్యే అవకాశం ఉంటది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి తొలగిస్తామనడం చాలా దారుణం. ధరణి వల్లనే రైతులకు మేలు జరుగుతున్నది. ధరణి స్థానంలో భూమాత తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం. భూమాతతో రైతు మళ్లీ పాతాళానికి పడిపోవడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పడ్డ గోస అందరికీ తెలుసు. గ్యారెంటీ స్కీములు పేరుతో ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ కుయుక్తి పన్నుతున్నది. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. వాళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. రైతులు భూ సమస్యలపై రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగకుండా సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి మేలు చేశారు. గతంలో అధికారుల చుట్టూ తిరగలేక విసుగొచ్చేది. ఇప్పుడు భూమి కొనడం.. అమ్మడం ఇట్టే జరుగున్నది. పహణీ కావాలంటే ఆన్‌లైన్‌లో క్షణాల్లో తీసుకుంటున్నం. కాంగ్రెసోళ్లు ధరణి తీసేస్తాం అంటున్నారు. మళ్లీ పాత పద్ధతి వస్తే బజ్జుండవుతుంది. ఎనుకటి రెక్క చేతితో రాసే పట్టాయిలైతే అవకతకలు జరుగుతయి. రైతులు ఆగమవుతరు. ధరణి పోర్టల్‌తో రెవెన్యూ రికార్డులు భద్రంగా ఉన్నాయి. ధరణిని రద్దు చేస్తే మళ్లీ పాత రోజులే వస్తయ్. గ్రామాల్లో గొడవలు పెరుగుతయ్. రైతులను ఆగం చేసేందుకు చూస్తున్న చేతి పార్టీళ్ల కథ ఇక ఒడిశింది. ధరణి ఉంటనే భూములకు రక్షణ ఉంటది. రైతులెవరూ కాంగ్రెసోళ్ల వైపు చూడరు. కేసీఆర్‌నే సీఎం జేసుకోవాలని చూస్తున్నరు.

- రాజు, రైతు, పెద్దరేవల్లి, బాలానగర్ మండలం

మ్యాగీ చేసుకున్నంత ఈజీ కాదు ఎవుసం..

60ఏండ్ల సంది రైతుల గురించి ఎవరూ మాట్లాడలే, పట్టించుకున్నోళ్లు కూడా లేరు. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ సారు రైతుల గురించి ఆలోచించి రైతురాజ్యం తీసుకరావాలనే ఉద్దేశంతో ఎన్నో పథకాలు తీసుకొచ్చిండు. రైతుల కష్టాలను తెలిసినాయన కాబట్టే రైతుల గోస పడకూడదని ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా, సబ్సిడీ ఎరువులు ఇస్తున్నడు. ఇయ్యాల కేసీఆర్ సారు ఇచ్చేసరికి అన్ని పార్టీలకు రైతులు గుర్తుకొచ్చిండ్రు. అంత చేసేబోళ్లు ఇన్నాళ్లు వాలే ఉండ్రి కదా ఎందుకు చేయలేదు? ఇప్పుడు చేసేబోళ్లని చేయనియ్యకుండా కిరికిరులు పెట్టడం కరెక్కకాదు. ఎలచ్చన్ వచ్చేటాలకి ఎక్కడలేని ప్రేమంతా రైతులమీదనే కురిపిస్తుండ్రు. అయినా నాకు తెల్యక అడుగుతున్నా.. ఎవుసం చేయడమంటే ఇంట్ల మ్యాగి చేసుకున్నంత ఈజీ అన్నుకున్నారా కాంగ్రెస్సోళ్లు. ఓం.. ఘాం.. మంతర్ అనే సరికి పంటలు పండుతాయా..! ఊర్లల్కొచ్చి ఆర్నెల్లు కాపురముండి ఎకరం భూమిల వరిపంట పండిస్తే తెలుస్తది, పంట పండించాలంటే ఎంత కష్టపడాలన్నది. ఊరికనే విత్తనాలు భూమిల సల్లుతే ట్రమ్కు పండరాదు. అరుగాళ్లం కష్టపడి పగలనకా రాత్రనక, ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతూ విత్తనాలు వేసిన నుంచి కాపాడుకుంటూ.. సంటి పిల్లలను చూసుకున్నట్టు ట్రమ్కు ఏం ఎం కావాలో అవి ఇచ్చుకుంట, పురుగు, తెగుళ్లు పట్టకుండా అహర్నిశలు కష్టపడి ఎన్నో తిప్పలు పడితేనే పంట చేతికొస్తది. అస్సొంటిది 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోండి, 3 గంటల కరెంట్ సరిపోతది, రైతుబంధు ఊరికె వేస్స్తుగ ఇస్తున్నారంటూ కాంగ్రెస్సోళ్లు అనడం సరికాదు. నిజంగా రైతుల కష్టాలు తెల్సినోళ్లు ఇలా అనరు. 3 గంటల కరెంట్‌తోటి ఎన్ని మడులు తడుస్తాయి... 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే కరెంట్ ఎంతకాల్తది..? పాత బోర్లు తీసేసి కొత్తబోర్లు వేసుకోవాలా..? అస్సలు బోర్లల్ల నీళ్లు ఉంటాయా.. పైపులు ఎక్కడికడ పగిలిపోతాయా.. కరెంట్ వైర్లు కాలిపోవా.. ట్రాన్స్‌ఫార్మర్లు లోడ్‌ను ఆపుతాయా.. ఊరికే అంటే సరిపోదు. రైతులు బాగుపడడం కాంగ్రెస్ వాళ్లకు జప్పంలేకనే గివన్నీ చేస్తుండ్రు. కేసీఆర్ సారు ఎన్నో రకాలుగా ఆలోచించే రైతుల కోసం ఇన్ని పథకాలు పెట్టిండు. రైతులు బాగుపడాలంటే మళ్లీ బీఆర్ఎస్ సర్కారే రావాలి.

- కుర్వ రవికుమార్, కొకుంట్ల

రైతును నట్టేట్లో ముంచుడు ఖాయం..

వ్యవసాయంపై రేవంత్‌రెడ్డికి.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏమాత్రం అవగాహన లేదు. ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నరు. వారే గనుక అధికారంలోకి వస్తే రైతును నట్టేట్లో ముంచుడు ఖాయం. గతంలో రైతులకు ఎవరి భూములు ఎక్కడ ఉన్నాయో తెలియక తగాదాలు పడి పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ ఏండ్ల తరబడి తిరిగేబోళ్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ భూ సమస్యలను ఒక్కొటొగా పరిష్కరించారు. ధరణి చట్టం అమలులోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో భూ వివాదాలకు పూర్తిగా చెక్ పడింది. రైతులు కోర్టులు, పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగడం మానుకున్నారు. భూముల అమ్మకం, కొనుగోలు పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూమాతను అమలు చేస్తామంటున్నరు. ఆధునిక పరిజ్ఞానంతో తయారైన ధరణి వెబ్‌సైట్ తీసేస్తే మళ్లీ భూ సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. దళారులు, ఏజంట్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తారు. భూముల రేట్లు పతనమై పోతాయి. ధరణి ద్వారా మీ సేవ కేంద్రంలో స్టాల్ బుక్ చేసుకున్న వెంటనే రిజిస్ట్రేషన్, పాస్‌బుక్, మ్యుటేషన్ గంటల వ్యవధిలోనే అవుతున్నాయి. కాంగ్రెస్‌కు అధికారమిస్తే పక్కాగా పటేల్, పట్వారీ వ్యవస్థను అమలు చేస్తరు. భూములపై హక్కులను కోల్పోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి ఏర్పడుతుంది. రైతు వ్యవసాయం చేతకాక నాలుగైదేండ్లు పొలం కౌలుకు వేస్తే కౌలుదారుడు నాకు భూమిపై హక్కు ఉందంటూ పట్టాదారుడితో గొడవలకు దిగే అవకాశం ఉంటుంది. కోర్టులు, పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరిగి చివరకు సమస్య పరిష్కారం కాకపోతే దాడులు, ప్రతి దాడులతో రాష్ట్రం మొత్తం రావణ కాష్ఠమవుతుంది. తెలంగాణ రాష్ట్ర రైతాంగం విజ్ఞతతో ఓటేసి రాష్ట్రానికి సీఎంగా కేసీఆర్‌ను ఎన్నుకోవాలి.

- రాంరెడ్డి, రైతు, సామనూర్, ఊట్కూర్ మండలం, నారాయణపేట జిల్లా

రైతుల పాట్టకొట్టడమే కాంగ్రెస్ లక్ష్యం..

తెలంగాణ సర్కారు తెచ్చిన ధరణి ఎంతో బాగుంది. మా భూములు కూడా కిరికిరి లేకుండా భద్రంగా ఉండయి. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని అంటున్నరు. అలా చేస్తే మళ్లా భూ పంచాయతీలు మొదలైతయి. భూమాత పేరుతో కౌలు రైతుల కాలమ్ చేరిస్తే పట్టాదారు రైతులు నష్టపోతరు. పట్టాదారుడికి, కౌలు రైతుల మధ్య ఎన్నో ఇబ్బందులొస్తయి. నేను ఆరు ఎకరాల భూమిని కౌలుకు ఇస్తిన. కాంగ్రెస్ నాయకులు రైతుబంధు డబ్బులను కౌలు రైతులకే ఇస్తామంటున్నరు. భూ యాజమానికి రైతుబంధు రాకపోతే తీవ్రంగా నష్టం కలుగుతుంది. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాటలతో రైతుల్లో భయం మొదలైంది. పట్టాదారులకు, కౌలు రైతుల మధ్య గొడవలు పెట్టడానికి కాంగ్రెసోళ్లు ప్రయత్నిస్తున్నరు. భూమిని కౌలుకు ఇవ్వకపోతే రైతులు జీవనోపాధి కోల్పోతారు.

- హరిజన్ బాలస్వామి,
బస్వాపూర్, దేవరకద్ర మండలం

భూములకు రక్షణ కవచం ధరణి..

తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన ధరణి భూములు రక్షణకు ఎంతో మేలుగా ఉంది. గతంలో భూమి హక్కులు సరిగా లేక ఎన్నో గొడవలైనయి. సొంత భూమి ఇతరులకు పట్టా చేద్దామంటే జిల్లా కేంద్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. మధ్య దళారులు దండాతో అనేక అవస్థలు పడ్డాం. నేడు నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ అవుతున్నది. వారంలోగానే ఇంటికే పట్టా పాస్‌పుస్తకం వస్తున్నది. ఇంత మంచి భరణిని తీసేసి దళారులను భూములు అప్పజెప్పేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నది. ధరణి ఎత్తివేస్తే రైతులు, ప్రజలు తిరుగబడుతారు. ధరణి వల్ల భూ రికార్డులు భద్రంగా ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ భూ పంచాయితీలు కావడం ఖాయం.

-కొండ వెంకటయ్య,
హన్వాడ గ్రామం, మండలం

లపట్వారీలతో మళ్లీ కొట్లాటలే..

సీఎం కేసీఆర్ సారు తీసుకొచ్చిన ధరణి వల్ల ఎంతో మంది రైతులు భరోసాగా ఉన్నరు. కాంగ్రెసోళ్లు వచ్చి ధరణి తీసేసి భూమాత తీసుకొస్తామని చెబుతున్నరు. పాత పద్ధతి వలే పట్వారీల చేతికి భూములు వెళితే మళ్లా కొట్లాటలు షురూ అవుతయి. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రెండు పంటలకు పెట్టుబడి సాయం అందిస్తున్నది. ఈసారి గెలిస్తే మరింత పెంచుతమంటున్నరు. ఇన్నాళ్లు రైతులకు అండగా నిల్చిన వారికే మా మద్దతు ఇస్తాం.

- శ్రీనివాస్, రైతు, అప్కపల్లి, నారాయణపేట జిల్లా

రైతుల మనసెరిగిన నేత కేసీఆర్..

సీఎం కేసీఆర్ రెవెన్యూ వ్యవస్థలో సరికొత్త మార్పు తీసుకొచ్చి ధరణితో మా భూములకు భద్రత కల్పించారు. కాంగ్రెస్ హయాంలో పట్టాదారుడికో సంబంధం లేకుండా పొలాన్ని రెవెన్యూ అధికారులు దళారీలతో కుమ్మక్కై అమ్మేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ధరణిని ఎత్తివేస్తే పట్వారీ వ్యవస్థ మళ్లీ వస్తది. దీంతో లంచాలకు పని చేయించుకునే విధానం అమలవుతుంది. రైతుల బాధలు తెలిసిన వ్యక్తి అయినందుకే కేసీఆర్ పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారు. నేడు పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ అయిపోతుంది. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ రైతులు ఆగం కావాల్సిందే. - గొడుగు వెంకట్‌రాజు, రైతు, భూత్పూర్

కటుకేస్తే నీళ్లు మస్తుగొస్తున్నయ్..

గిప్పుడు కటుకేస్తే మస్తు నీళ్లొస్తున్నయి. 24గంటల కరెంట్ ఉంటున్నది కాబట్టే రైతు చింత లేకుండా ఎవ్వసం చేసుకుంటున్నడు. ఇగ కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంట్ ఇస్తే సిమ్మ బోర్లు కాడనే కావలుండాలే. మళ్లీ పాత రోజులను తెస్తనని కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి అంటున్నడు. లేదు మీ బతుకులు బాగుచేస్తనని కేసీఆర్ అంటున్నడు. సీఎం కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంట్, రైతు పథకాలతో రైతులను ఆదుకుంటున్నరు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 9గంటల కరెంట్, 10హెచ్‌పీ మోటర్లంటూ పొంతనలేని మాటలు మాట్లాడుతున్నరు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోసం గోసపడ్డాం. తెలంగాణ వొచ్చినంకనే సీఎం కేసీఆర్ సారు సాగును సంబురంగా మార్సిండు. నాకున్న 3ఎకరాల పొలంలో వరిచేను, పత్తి పండిస్తున్న. వ్యవసాయం మీద అవగాహన లేని కాంగ్రెస్ నాయకులకు రైతుల అవసరాల గురించి ఎలా తెలుస్తుంది. వారిని నమ్మితే నిండా మునుగుతాం. కేసీఆర్ సార్ ఉండంగ కాంగ్రెసోళ్లతో అక్కరే లేదు.

- కృష్ణయ్య, రైతు, హేమాజీపూర్ గ్రామం, బాలానగర్ మండలం

'చేతి'తో చేటు

3 గంటల కరెంట్‌పై రైతుల్లో 'టెన్'షన్

- వ్యవసాయ కరెంట్‌పై రేవంత్‌రెడ్డి తొండాట
- 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలని కల్లబొల్లి మాటలు
- కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై కర్నకులు ఆగ్రహం
- ఆర్థికంగా వృద్ధిలోకి వస్తుంటే కడుపుమంట
- ఓటుతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిక

కాంగ్రెస్‌వి సోయిలేని మాటలు..

మూడు గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లు అంటూ కాంగ్రెసోళ్లు సోయిలేని మాటలు మాట్లాడుతున్నరు. అసలు 24 గంటల కరెంటు ఇస్తే వారికి ఏం బాధ. మల్లా అధికారంలోకి వచ్చి మూడు గంటల కరెంటు ఇచ్చి రైతులను చీకట్లోకి నెట్టే ప్రయత్నం చేద్దామని చూస్తున్నరు. కేసీఆర్ సారు వొచ్చినంక రాత్రిళ్లు పొలాలకు పోయే కష్టం తప్పింది. మాకు అవసరం వచ్చినప్పుడు పంటలకు నీళ్లు పెట్టుకుంటున్నాం. 24గంటల కరెంటుతో రైతులు పుష్కలంగా పంటలు పండించుకుంటున్నారు. 10హెచ్‌పీ మోటార్లను రైతులు కొనాలంటే అయ్యేపనేనా. ఎద్దు, ఎవ్వసం తెలయనోడు ఎన్నైనా మాట్లాడుతడు. రైతుల కష్టాలు ఎరిగిన ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ సారే.

- సందోళ్ల చిన్నహన్మయ్య, రైతు, గాధిర్యాల్, మహ్మదాబాద్ మండలం

మెట్ట పొలాలు పచ్చబడ్డయి..

సీఎం కేసీఆర్ ఇస్తున్న 24గంటల కరెంటుతో మెట్టలు, గుట్టలు సైతం సాగు చేస్తున్నా. నిరంతర కరెంటుతో నా పొలమంతా పచ్చబడ్డది. కాంగ్రెస్ హయాంలో ఇచ్చే చాలీచాలని 3గంటల కరెంటుతో నాకున్న ఐదెకరాల పొలంలో ఒక ఎకరా మాత్రమే సాగు చేసేవాడిని. అది ఆ పంట కూడా చేతికి వచ్చేదాకా నమ్మకం లేకుండేది. సీఎం కేసీఆర్ వచ్చినంక హాయిగా పంటలు పండించుకుంటున్నం. కడుపునిండా అన్నం తిని, కంటి నిండా నిద్రపోతున్నాం. కాంగ్రెస్ హయాంలో ఇచ్చే 3గంటల కరెంటుతో సరకం అనుభవించాం. పొలానికి వెళ్లి చూస్తే నెర్రలు బారిన పొలాలే కనిపించేవి. కరెంటు లేక పొలాల వద్ద నీరు తాగేందుకు కూడా దొరికేవి కావు. ఇంటి నుంచి డబ్బాలో తాగునీరు బోరు వద్దకు కూడాక్కెళ్లే వాళ్లం. ఇప్పుడు పుష్కలమైన కరెంటు, నీరు కన్పిస్తోంది. పొలాలన్నీ పచ్చబడి సంతోషమనిపిస్తుంది. నాకున్న ఐదెకరాల్లో వరి పంట వేశాను. పంట దిగుబడి కూడా ఇప్పుడిప్పుడే వచ్చింది. 24గంటల కరెంటు పుణ్యంతో నా పొలం పక్కనే ఉన్న వేరే పొలాన్ని కౌలుకు తీసుకొని 12ఎకరాలు బుడ్డల పంట వేశాను. నీరు, కరెంటు పుష్కలంగా ఉండటంతో నా పొలంలోనే పాంపాడ్ గుంత ఏర్పాటు చేసుకొని, అందులో నీరు నిల్వ చేసి బుడ్డ పంటకు పారిస్తున్నా. సీఎం కేసీఆర్ వొచ్చినంక నాలాంటి బక్క రైతుల జీవితాల్లో వెలుగులు వచ్చాయి. కాంగ్రెస్ వాళ్లు కర్ణాటకలో 24గంటల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక, 3గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదు. ఇప్పుడు తెలంగాణలో కూడా మోసం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నరు. రైతులెవరూ నమ్మొద్దు. మరోసారి కేసీఆర్‌ను గెలిపించుకుంటేనే 24గంటల కరెంటు ఉంటది.

- కుమారస్వామి, రైతు హన్నసానిపల్లి, నవాబ్‌పేట మండలం

ఒక్క మడి కూడా తడవదు..

కాంగ్రెస్ ఇస్తామంటున్న మూడు గంటల కరెంట్‌తో ఒక్క మడి కూడా తడవదు. గతం లో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో తెల్వకపోయేది. పొలాల వద్ద పడుకొని విషపురుగుల కాటుకు ఎంతో మంది చినిపోయిండ్రు. కరెంట్ లోపాల్లేజేతో మోటర్లు కాలిపోయి, వాటిని బాగు చేయించడానికి చాలా డబ్బులు ఖర్చుచేసేబోళ్లం. ఇప్పుడున్న మోటర్లు తీసేసి 10హెచ్‌పీ మోటర్లు పెడితే ఖర్చు ఎవరు భరిస్తారు. సీఎం కేసీఆర్ సారు వొచ్చినంక కరెంటుకు ఇబ్బందులేమీ లేవు. 24గంటల కరెంట్ ఇస్తున్నడు.రైతులకు 24గంటల కరెంట్ ఇస్తుండడంతో వ్యవసాయం పండుగలా మారింది. నాకున్న ఐదెకరాల పొలంలో ఏడాదికి రెండు పంటలు పండించుకుంటున్నా.

- కృష్ణయ్య, రైతు, కొత్తూర్, మిడ్జిల్ మండలం

24గంటల కరెంట్ కాదంటే రైతుకు కష్టాలే..

తెలంగాణ రాకముందు సేద్యం చేద్దామంటే ఎన్నో పడుతూ చేసేబోళ్లం. రోజుకు ఆరుగంటలు మాత్రమే కరెంట్ వస్తుండే. ఒక వారం పగటి పూట, మరోవారం రాత్రి వేళల్లో కరెంట్ ఉండేది. పగలనక.. రేయనకా కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎదురుచూసేవాళ్లం. ఒక్కో వారంలో రాత్రి 12 గంటలకు వచ్చేది. ఆ సమయంలో పాములు కాటేస్తాయో.. జీవరాశులు దాడులు చేస్తాయో, కరెంట్ షాక్ కొడుతుందో తెలియక చలికి వణుకుతూ పైపులు మార్చేబోళ్లం. తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ రైతులు పడుతున్న గోసచూసి 24గంటల ఉచిత కరెంట్ ఇస్తుండు. కరెంట్ గురించి ఎదురుచూసేదే లేదు. ఏమైనా పనులు ఉంటే వాటిని పూర్తి చేసుకొని చెలుకకు వెళ్లి పల్లీ చేనుకు నీళ్లు పెడుతున్నం. ఇప్పుడేమో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3గంటలే కరెంట్ ఇస్తామని రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ఇంతకుముందు పడ్డ గోస మళ్లీ రైతులకు వస్తుది. రైతులకు కష్టాలు తప్పవు.

- లక్ష్మప్ప, రైతు, దుప్పటిగట్టు, మద్దూరు మండలం

సంబురంగా సాగు చేసుకుంటున్నాం..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ లేక భూములు బీడుగా పెట్టేబోళ్లం. లోఓల్టేజీతో మోటర్లు కాలిపోయి అనేక అవస్థలు పడ్డాం. వచ్చిపోయే కరెంటుతో పొలాల్లోనే పండుకోవాల్సి వచ్చేది. చీకట్లో పొలానికి వెళ్లి విషపురుగుల కాటుకు బలైనోళ్లు ఎంతోమంది ఉన్నరు. కేసీఆర్ ప్రభుత్వం వొచ్చినంక 24గంటల కరెంటు ఇస్తున్నడు. సాగునీరు కూడా తీసుకొచ్చారు. యేటా రెండు పంటలు పండించుకుంటున్నం. గతంలో ఎకరా పొలం నాటితే కరెంట్ సరిగా లేక సగం పొలం కూడా పంట వచ్చేది కాదు. ఇప్పుడు కావాల్సినంత కరెంట్, దుందుంబీ వాగులో చెక్ డ్యాంలు నిండి అనుకున్నదానికంటే అధికంగా పంటలు పండిస్తున్నాం. కాంగ్రెస్ నాయకులు 9గంటలు కరెంట్ ఇస్తాం, బోర్లకు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమనడం వారి అవివేకానికి నిదర్శనం. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు కరెంట్ కోసం రోడ్డెక్కుడం ఖాయం.

- శంకర్, రైతు, చెన్నవెల్లి గ్రామం

రైతులను ఆగం చేసేందుకే..

కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు నమ్మితే రైతులు ఆగమైతరు. మన పక్కనే ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉండి రైతులకు ఏం చేసిండి. 5గంటల కరెంటు కూడా ఇస్తలేరు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తుండ్రు. రేపు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మన గతి కూడా అలాగే తయారైతది. వ్యవసాయానికి 3గంటలు కరెంట్ సరిపోతుందని రేవంత్‌రెడ్డి చెబుతున్నడు. రైతులు బాధతు తెలిసినోడైతే ఆ మాటలు మాట్లాడుతడా. 10హెచ్‌పీ మోటర్లను బిగించుకోవాలని చెబుతున్నరు. బుద్ధి ఉన్నోడెవడైనా అంత పెద్ద మోటర్లు వాడుతారా. రైతులను ఆగం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నది. గిప్పుడిప్పుడే రైతులు నీళ్లు, కరెంటుకు ధోకా లేకుండా మంచిగా సాగు చేస్తున్నరు. మళ్లా కాంగ్రెస్ పాలనొస్తే కరెంటు ఉండదు. నీళ్లు రావు. రైతులు బాగా ఆలోచించి ఓటు వేయాలే. లేదంటే మళ్లా ఆగమైతం.

- పెద్ద మల్యయ్య, రైతు, గాబిర్యాల్, మహ్మదాబాద్ మండలం

10హెచ్‌పీ మోటర్లు పెట్టడమనేది అవివేకం..

చానా మంది రైతులు 5హెచ్‌పీ, 7.5 హెచ్‌పీ మోటర్లను ఎక్కువగా ఉపయోగిస్తుండ్రు. గీ మోటర్లు కాలిపోతే 5హెచ్‌పీ మోటర్‌కు రూ.2వేల నుంచి రూ.2,500 వరకు రిపేరుకు తీసుకుంటాం. 7.5 హెచ్‌పీ మోటర్ కాలిపోతే రూ.3,500ల వరకు రిపేరుకు పెట్టుకోవాల్సి వస్తుంది. గీవి కాకుండా అదనంగా పంపులో ఏమైనా రిపేరు ఉంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. గిప్పుడు కరెంట్ నిరంతరం ఉండడంతో మోటర్లు ఎక్కువగా కాలిపోతలేవు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టేంత అవసరం రైతులకు ఉండదు. నడులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో 10 హెచ్‌పీ మోటర్లు ఉపయోగిస్తారని తెలుసు. మన ప్రాంతాల్లో 10హెచ్‌పీ మోటర్ విని యోగం చాలా తక్కువగా ఉంటుంది. 10 హెచ్‌పీ మోటర్ బోర్లలో దింపితే 3ఇంచుల పైపులు ఖర్చితంగా వాడాల్సి ఉంటుంది. భూమిలో నీరు కూడా అంత అధికంగా ఉండడం చాలా కష్టం. ఉన్న మోటర్లు మార్చి కొత్త మోటర్లు పెట్టాలంటే కుదరని పని.

-తాళ్ల వెంకటస్వామి,
మోటర్ వైండింగ్ మెకానిక్, మహబూబ్‌నగర్